



# విభారె తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 18-08-2023 సంపుటి : 04 సంచిక : 308 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి: సీఎం జగన్

### పోర్టులు, హార్బర్ల నిర్మాణ పనులపై సీఎం సమీక్ష



గుంటూరు: విభారె న్యూస్. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న పోర్టులు, హార్బర్ల నిర్మాణ పనులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఈల ఉత్పత్తులకు మార్కెటింగ్‌పై ఫోకస్ పెట్టాలన్న సీఎం.. ఇతర దేశాల్లో ఎంఎస్ఎంఈల నిర్వహణ, నాణ్యమైన ఉత్పాదనల విధానాలను ఇక్కడ కూడా అమల్లోకి తీసుకురావాలన్నారు. వినూత్న ఉత్పాదనలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందించగలగాలని సీఎం పేర్కొన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనుల పురోగతిని సీఎంకు అధికారులు వివరించారు. రామాయపట్నం పోర్టు పనుల ప్రగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్ పనులు దాదాపుగా పూర్తయ్యాయన్న అధికారులు.. సెప్టెంబరు కల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తవుతాయని తెలిపారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను అధికారులు వివరించారు. శ్రీకాకుళం జిల్లా మూలపేటలో పోర్టు నిర్మాణ పనుల ప్రగతిని వివరించిన అధికారులు.. సౌత్ బ్రేకింగ్ వాటర్ పనులు ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు. కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ నిర్మాణ పనుల ప్రగతిని కూడా సీఎంకు అధికారులు వివరించారు. తొలి దశలో నిర్మిస్తున్న ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలపై సీఎం జగన్ సమీక్ష జరిపారు. జువ్వలదిన్నెలో 86 శాతం పనులు పూర్తి, నిజాంపట్నంలో 62 శాతం, మచిలీపట్నంలో 56.22 శాతం, ఉప్పాడలో 55.46శాతం పనులు పూర్తి కాగా, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ మరో 40 రోజుల్లో సిద్ధం అవుతుందని అధికారులు తెలిపారు.

## బాధ్యతల నుంచి తప్పుకోలేదు

### అటవీశాఖ సూచనల మేరకే కర్రలు సోషల్ మీడియా విమర్శలపై భూమన

తిరుమల,ఆగస్ట్17విభారె న్యూస్. అటవీశాఖ అధికారుల సూచన మేరకే కర్రలు ఇవ్వాలని నిర్ణయించామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల యాత్రికులకు నడకదారిలో భద్రతను కల్పిస్తూనే.. చిరుతలను బందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కర్రలు ఇచ్చి.. టిటిడి భాధ్యతను తప్పించు కుంటుదని సోషియల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం సమంజసం కాద న్నారు. తిరుమలలో మరో చిరుత బోనులో చిక్కిన ప్రదేశాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బోనులో చిక్కిన మగ



చిరుతకు దాదాపు ఐదేళ్ల వయస్సు ఉంటుందని.. వేకువజామున 1:30 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా అలిపిరి నడక మార్గంలో యాత్రికులకు కర్రల పంపిణీపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌ను వారు ఖండించారు. ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎస్వీ జూ పార్కు నుంచి చిరుతలు తెచ్చి వదులుతున్నామంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నామన్నారు. చిరుత సంచారంపై నిఘా కోసం కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎలుగుబంట్ల సంచారంపై డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టామని తెలిపారు.

## గ్రూప్-1 తుది ఫలితాలు వచ్చేశాయ్.. టాప్ 5 ర్యాంకర్లు వీరే..




అమరావతివిభారె న్యూస్. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ గురువారం సాయంత్రం ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్వ్యూల అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను ఏపీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 111 గ్రూప్-1 ఉద్యోగాలకు గాను 259 మందిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. వీరిలో 39 మందిని స్పోర్ట్స్ కోటాలో ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు ఆగస్టు 2 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 16 విభాగాల్లో 110 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. స్పోర్ట్సు కోటాలో ఒక పోస్టు నియామకంపై త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ తెలిపారు. గ్రూప్-1లో తొలి 3 ర్యాంకులు మహిళా అభ్యర్థులే సాధించారు..

## వరద తగ్గాకే పోలవరం కొత్త డయాఫ్రమ్ వాల్‌పై నిర్ణయం: సీడబ్ల్యూసీ



దిల్లీ:విభారె న్యూస్. పోలవరం వద్ద వరద ప్రభావం తగ్గిన తర్వాత కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, డిజైన్లపై నిర్ణయం తీసుకుంటామని సీడబ్ల్యూసీ ఛైర్మన్ ఖుష్వీందర్ వోరా తెలిపారు. క్షేత్రస్థాయిలో సమీక్షించాకే డయాఫ్రమ్ వాల్‌పై నిర్ణయం తీసుకుంటామన్నారు. వరద తగ్గాక తమ ముందున్న ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తామన్నారు. అప్పర్, లోయర్ కాఫర్ డ్యామ్‌లను పరిశీలించాల్సి ఉందన్నారు. డిజైన్ విషయంలోనే జల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు."ఏపీ ప్రభుత్వం జవాబు ఆధారంగా డయాఫ్రమ్ వాల్‌పై నిర్ణయం ఉంటుంది. సాంకేతిక వివరాలన్నీ పంపాకే సమీక్షించి సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుంది. తప్పనిసరైతే పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తాం. పోలవరంపై నిపుణుల కమిటీ వివరాలతో ఏపీ ప్రభుత్వం నుంచి లేఖ వచ్చింది" అని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు లో పూర్తిగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పాక్షికంగా కట్టడం కంటే.. పూర్తిస్థాయి నూతన నిర్మాణమే మేలని అంచనా వేస్తోంది. సమయం, ఖర్చు ముఖ్యం కాదని, నిర్మాణ భద్రతే ప్రధానమని అభిప్రాయపడుతోంది.

## చంద్రబాబూ.. నీ వయసుకు తగ్గట్టు మాట్లాడు

కోనసీమ జిల్లా:విభారె న్యూస్. ప్రభుత్వంపై చంద్రబాబు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం ఆయన మండపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసింది చంద్రబాబేనని ధ్వజమెత్తారు. సీఎం జగన్ సంక్షేమ పాలనను ఇతర రాష్ట్రాలు అభినందించాయి. కరోనా సమయంలోనూ సంక్షేమం ఆగలేదన్నారు."ఏరోజైనా చంద్రబాబు పేదవాడికి సెంటు ఇళ్ల స్థలం ఇచ్చారా?. పేదవాడి సొంతింటి కలను సీఎం జగన్ నిజం చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది మహానేత వైఎస్సార్. ఉచిత విద్యుత్‌పై మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదు. గడపగడపకూ వెళ్లి సీఎం జగన్ సంక్షేమ పాలన గురించి అడగండి. చంద్రబాబు తన వయసుకు తగ్గట్టు మాట్లాడాలి" అని తోట హితవు పలికారు."మండపేటలో టీడీపీ నేతల అవినీతి గురించి అందరికీ తెలుసు. ఎవరు ఏం దోచుకున్నారో చర్చకు నేను సిద్ధం. ఇసుకను ఎవరు దోచేసుకున్నారో ప్రజలే చెబుతారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాది రూపాయలు లబ్ధి చేకూరింది. ఆనాడు పెన్షన్లు మీ హయాంలో ఎలా వచ్చాయి.. ్ల ద్వారా ఇంటింటికి పెన్షన్ అందుతోంది. వలంటీర్ల గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. వలంటీర్లు ప్రజలకు అద్భుతమైన సేవ చేస్తున్నారు. ఐఏఎస్ అధికారులకు కూడా లేని అనుభవం క్షేత్రస్థాయిలో వాలంటీర్లకు ఉంది" అని తోట త్రిమూర్తులు పేర్కొన్నారు.



## జనసేన వస్తే దివ్యాంగులను గుండెల్లో పెట్టుకుంటాం: పవన్ కల్యాణ్

విశాఖ: విభారె న్యూస్.జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖలో దివ్యాంగులతో కాసేపు ముచ్చటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.."జనవాణి కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యలపై చర్చిస్తాం. వారిని ఉన్నతమైన పరిపక్వతతో చూడాలి. దివ్యాంగుల చట్టం అమలు కావడం లేదు. వారిని ఇబ్బంది పెడితే శిక్షించే చట్టం రావాలి.రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేలు ఇచ్చి సరిపెడుతుంది. జనసేన వస్తే వారిని గుండెల్లో పెట్టుకుంటాం. ఎన్డీయే భేటీకి వెళ్లినప్పుడు ఇచ్చి ఆదుకుంటాం" అని పవన్ అన్నారు.

## 18 వ తేదీ కలెక్టర్ ఛాంబర్ లో " ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే

### జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల విభారె న్యూస్. ఆగస్టు :- నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ నెల 18 వ తేదీ కలెక్టర్ ఛాంబర్ లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులతో ఈనెల 18వ తేదీ ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు తన ఛాంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తన దరఖాస్తులో సిఎఫ్ఎంఎస్ ఐడి తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 29 నుండి జరుగు శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలను జయప్రదం చేయండి.

మంత్రాలయం ఆగష్టు 16 విభారె న్యూస్. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ ఆరాధన ఉత్సవాలు జయప్రదం చేయాలని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ సుభుధేంద్రతీర్థ స్వామిజీ అన్నారు. బుధవారం శ్రీ మఠం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామి జీ మాట్లాడుతూ ఈ నెల 29 నుండి 4 వరకు ఆరాధనోత్సవాలు జరుపేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 29 న ద్వజరహణ తో ప్రారంభం అవుతాయని తెలిపారు. 30 న శాకోత్సవం, రజత మండపోత్సవం, 31 పూర్వరాదన, 1 న మద్యరాధన, 2 న ఉత్తరాధన (మహారథోత్సవం) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యరాధన రోజున సాంప్రదాయ ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. రాఘవేంద్రస్వామి ఆశీసులతో ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆరాధనోత్సవాల్లో పాల్గొనే భక్తులు స్నానాలు చేసేందుకు తుంగభద్ర నది ఒడ్డున శవర్లు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక:- సప్తరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు శ్రీ మఠం పీఠాధిపతులు తెలిపారు.పలు అభివృద్ధి పనులు ప్రారంభం :- రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని భూ రమణ కళ్యాణ మండపం ఎదురుగా 100 పడకల వసతిగృహం, నాగలదిన్న రోడ్లో ఉన్న 200 పడకల గదుల సముదాయాన్ని పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఆరాధనోత్సవాలకు వచ్చే ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే వాహనాలను నిలుపేందుకు హెలికాప్టర్ గ్రౌండ్, సంస్కృత విద్యాపీఠం వెనుక భాగంలో, సంత మార్కెట్ లో, నది ఒడ్డున పంచముఖి దర్శన్ వసతి గృహం ముందు బాగంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఏఓ మాధవశెట్టి, మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి , బిందు మాధవ, తదితరులు ఉన్నారు.



# సంపాదకీయం

శుక్రవారం 18-08-2023

## ఇండియా కూటమిలో లుకలుకలు

ఇండియా కూటమిలో అప్పుడే లుకలుకలు మొదలయ్యాయి. దీంతో ఈ కూటమి గట్టిగా నిలబడడం అనుమానంగానే ఉంది. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్‌ను కాదని అన్ని ఎంపి సీట్లకు పోటీచేయాలన్న కాంగ్రెస్ నిర్ణయంతో అంతర్గత రచ్చ మొదలయ్యింది. అలాగే శరద్ పవార్ ఊగిసలాట ధోరణి కూడా ఊహించని పరిణామంగా మారింది. పవార్ కూటమి నుంచి వైదొలగి ఎన్‌డిఎలో చేరుతారని, కేంద్రమంత్రి అవుతారని అంతా అనుకుంటున్నారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. అధికారంలో ఉంటే సొంత గోల తప్ప ప్రజల గోలను పట్టించుకోవడం కాంగ్రెస్‌కు అలవాటులేదు. కాంగ్రెస్ గత దశాబ్ద పాలనా కాలంలో పెద్దగా దేశానికి ఒరగబెట్టిందేమీ లేదు. అంతేగాకుండా అధికారంలో ఉండగా కుంభ కోణాల్లో కూరుకుని పోయింది. యువనేతలను తెరముందుకు తీసుకుని వచ్చివుంటే పార్టీకి జోష్ వచ్చేది. కానీ అలా జరగలేదనడానికి రాజస్థాన్, మధ్యప్దేశ్ ఘటనలే నిదర్వనం. రాజస్థాన్‌లో పైలటను సైడ్ చేశారు. మధ్యప్రదేశ్‌లో సింధియాను దగా చేశారు. దీంతో ఆయన బిజెపిలో చేరి మంత్రి అయ్యారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఇండియా కూటమిలో చేరినా, ఆయనకు తెలియకుండా ఢిల్లీపై కాంగ్రెస్ ప్రకటనలు చేయడం ఓ రకంగా ఎసరు పెట్టడం తప్ప మరోటి కాదు. దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ ఎంతో ఖర్చుపెట్టి, దొడ్డిదారిన ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీ పరిపాలన మెచ్చిన ఢిల్లీ ప్రజలు ముచ్చటగా మూడోసారి కేజ్రీవాల్‌ను అత్యంత మెజారిటీతో ఢిల్లీ పీఠంపై కూర్చోపెట్టారు. కేజ్రీవాల్ ను నిలువరించలేకపోయిన బీజేపీ నిస్పృహలో కూరుకుపోయి, దొడ్డిదారిన కేజ్రీవాల్ అధికారాలకు కత్తెర వేసే ప్రయత్నం చేస్తున్నది. కొత్తగా తీసుకుని వచ్చిన బిల్లుతో అక్కడ కేజ్రీవాల్ అధికారాలకు కత్తెర పడింది. ఈ చట్టం ద్వారా విచిత్రంగా 'నేషనల్ క్యాపిటల్ టెరిటరీ సివిల్ సర్వీసు అథారిటీని తెచ్చింది. దీని ద్వారా ప్రజలచే ఎన్నికైన ఢిల్లీ ముఖ్యమంత్రి శక్తులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నది. ఈ అథారిటీ ప్రకారం ముఖ్యమంత్రి కింద పనిచేయాల్సిన ప్రిన్సిపల్ సెక్రటరీ, ముఖ్యకార్యదర్శి ముగ్గురు సభ్యులతో కమిటీ వేసింది. వీరిలో ఏ ఇద్దరి ఏకాభిప్రాయంతోనైనా ఉత్తర్వులు అమలు జరపవచ్చును. అంటే, ముఖ్యమంత్రి కింద పనిచేసే ఇద్దరు అధికారులకు అపరిమిత అధికారాలు కట్టబెట్టడమన్నమాట! ముఖ్యమంత్రి ప్రమేయం లేకుండా ఇద్దరు అధికారులు తమ నిర్ణయంతో పని నడుపుతారు! అధికారుల బదిలీ అనే పిలక కేంద్రం చేతిలో ఉంటుంది. కనుక ఈ అధికారులు కేంద్రం ఏం చెప్తే దానికి తానా తందానా అనాలి. ఒకవేళ ముగ్గురి ఏకాభిప్రాయంతో ముందుకువెళ్ళినా లెఫ్టినెంట్ గవర్నర్ మోకాలడ్డే వీలు కల్పించే చట్టం ఇది! ఇది కేజ్రీవాల్ సమస్య మాత్రమే కాదు. రేపు ఢిల్లీ పీఠంపై ఎవరు ఉన్నా ఎదురయ్యే పాలనాపరమైన సమస్యనే. దీనిని గట్టిగా ఎదుర్కోవడంలో ఇండియా కూటమి విఫలం అయ్యింది. పార్లమెంటులో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయలేక పోయింది. కేజ్రీవాల్‌కు అధికారం బదిలీ కావడం మింగుడు పడని బిజెపి వారు ఇలా చట్టంతో అధికారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. ఈ సమయంలో కలసికట్టుగా ఉండాల్సిన చోట..పార్లమెంట్ సీట్లపై కాంగ్రెస్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం కేజ్రీవాల్‌కు ఆగ్రహం తెప్పించింది. అధ్యక్ష పదవిని వదులుకున్న తరవాత కొంతకాలం పాటు రాహుల్ విశ్రాంతి తీసుకుని ఇటీవలే జోడో యాత్రతో హుషారుగా ఉన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయం ఖాయం అంటూ కాంగ్రెస్ నేత ఆశలపల్లకిలో విహరించడం మొదలు పెట్టారు. నిజానికి రాహుల్ పార్టీ అధ్యక్షుడిగా అలాగే కొనసాగుతూ నమ్మకస్తులైన యువనేతలను పార్టీలోకి తీసుకుని ఉంటే కాంగ్రెస్ పరిస్థితి వేరుగా ఉండేది. కానీ గబ్బిలాల్లా వేలాడుతున్న వృద్ధ జంబుకాలు తమ పట్టును వీడడం లేదు. ఈ క్రమం ప్రజల్లో పట్టు సాధించి, పాతుకుపోయిన బిజెపిని పెకిలించడం అంతసులువు కాదు. 370 రద్దు, త్రిబుల్ తలాఖ్ నిర్ణయాలతో మోడీ,అమిత్ షాల ఛరిష్మా ఆకాశమంత ఎంత్తుకు ఎదగింది. దానిని నిలువరించే సత్తా కాంగ్రెస్‌కు లేదనేచెప్పాలి. అంతేగాకుండా అసాధ్యమని కూడా చెప్పాలి. ఇకపోతే వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంతకంతకూ దిగజారిపోతోంది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ప్రాభవం సాధించాలంటే ఏదో ఒకటి చేసినా లాభం లేదన్న స్థాయికి చేరింది. తమిళనాడు తరవాత ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ చరిత్ర ముగిసినట్లే. ఎపిలో ప్రత్యేకహోదా బిల్లు కోసం హామీలు గుప్పించినా ప్రజలు నమ్మడం లేదు. భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత వలసలను ప్రోత్సహించడంతో ఆ పార్టీ ఖాళీ అయ్యింది. దీంతో కార్యకర్తల్లో భరోసా నింపాలని ఆపార్టీ వ్యూహం రచించి సాగుతోంది. కర్నాటకతో కొంత ఊపు వచ్చినా అది ఎందాక అన్నది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ కారణంగా ఎపికి ప్రత్యేకహోదా పెండింగ్‌లో ఉంది. అలాగే విభజన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే అసెంబ్లీ సీట్ల పెంపు అలాగే ఉండిపోయింది. అధికారం కోల్పోయిన తర్వాత నిరాశ నిస్పృహలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు భరోసా కల్పించడానికి ఇప్పుడు రాహుల్ నాయకత్వంలో చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి. రాహుల్ జోడో యాత్రతో మొత్తం దేశమంతా కదిలి వస్తోందనడానికి లేదు. పాదయాత్రలో ప్రజలు కలిసి మాట్లాడడం, సమస్యలు చెప్పుకోవడం సర్వసాధారణం. అంతమాత్రన రాహుల్ నాయకత్వాన్ని దేశ ప్రజలు ఆమోదించారని చెప్పడానికి లేదు. కర్నాకట, హిమాచల్ ప్రదేశ్‌లో స్థానిక నాయకత్వం వల్లనే బిజెపి ఓడిందన్నది గుర్తించాలి. ఇండియా అంటూ కూటమి కట్టిన నేతలు ముందుగా కూటమి బలోపేతానికి పాటుపడాలి.

## చేరికలే లక్ష్యంగా బిజెపి వ్యూహం

### పలువ్వురు నేతలతో అంతర్గత చర్చలు

హైదరాబాద్,ఆగస్ట్17( రాష్ట్రంలో బలోపేతంపై దృష్టి పెట్టిన బీజేపీ చేరికలే లక్ష్యంగా మరోమారు కార్యాచరణకు సిద్ధం అవుతోంది. అలాగే జాతీయస్థాయి నేతలు దృష్టి పెట్టి పార్టీ లోకి వలసలను ప్రోత్సహిస్తున్నారు. ఇతర పార్టీల నేతలతో మాట్లాడుతూ.. బీజేపీలో చేరాలని కోరుతున్నారు. పార్టీలో చేరితే తగిన అవకాశాలు వస్తాయని హామీలిస్తున్నారు. పెద్ద నేతలు పార్టీలోకి వస్తే పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా సమక్షంలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది నేతలను కలిసి చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీ సీనియర్ నేతలతో చర్చిస్తూ.. బీజేపీలో చేరాలని కోరుతున్నారు. జాతీయ పార్టీ నేతలతోపాటు రాష్ట్ర పార్టీ అగ్ర నాయకత్వం ఇస్తున్న సూచనలను పాటిస్తూ ఆయా పార్టీ నేతలతో చర్చలు జరిపి ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మాజీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ కేడర్‌ను కూడా పార్టీలో చేర్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. పార్లమెంట్ సీటు, స్థానిక సంస్థల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ నేతలు ప్రస్తుతం పార్టీ బలోపేతంపైన దృష్టిపెట్టారు. వచ్చే రెండు నెలల్లో ఏ పార్టీ నుంచి ఎవరు చేరుతారో తేలే అవకాశం ఉంది. తెలుగు తమ్ముళ్లు కూడా ఒక్కొక్కరుగా సైకిల్ దిగుతున్నారు. టీఆర్ఎస్ ఆవిర్భావం అనంతరం నియోజకవర్గంలో టీడీపీ నాయకత్వం బలహీనపడుతూ వచ్చింది. కార్యకర్తలున్నా దిశానిర్దేశం చేసే నాయకులు పార్టీని వీడుతున్నారు. దీంతో పార్టీ శ్రేణులు డీలాపడుతున్నాయి. కీలక నేత లు పార్టీ వీడుతుండటంతో కార్యకర్తల కు దిశానిర్దేశం చేసేవారు కరువవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైతే మరికొందరు పార్టీని వీడనున్నట్లు సమాచారం. ఎన్నికలపై గురిపెట్టిన కొందరు టీడీపీ నాయకులు టీఆర్ఎస్ లేదా బీజేపీ టికెట్ ఇస్తామని మాటిస్తే ఆయా పార్టీల కండువాలు కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు చర్చ సాగుతోంది. మొత్తంగా బండి దిగిపోయాక కిషన్ రెడ్డి పగగ్గాలు చేపట్టాక పెద్దగా స్పందన రావడం లేదు.

## హరితహారం ఉద్యోగులకు ప్రోత్సాహం

ఆదిలాబాద్,ఆగస్ట్17 హరితహారంలో ఉత్తమంగా పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని డ్వామా పీడీ అన్నారు. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నిర్లిప్తతగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హరితహారం కింద మొక్కలు నాటే లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు అధికారులు,ఉద్యోగులు పనిచేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఇదిలావుంటే హరితహారం ప్రగతిపై డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. డ్వామా, ఉపాధిహామీ, అటవీశాఖ, మున్సిపల్‌శాఖల ద్వారా మొక్కల ప్రగతిని సమీక్షించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలవారిగా మొక్కలు నాటే లక్ష్యం ఎంత ఉంది.. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు.. నాటిన మొక్కలకు ఎలాంటి రక్షణ కల్పిస్తున్నారంటూ అడిగి తెలుసుకున్నారు.

## అబద్ధపు హామీలతో ప్రజలకు మోసం

### సమస్యలను పక్కన పెట్టారు

### అవినీతి గురించి పట్టించుకోరు: షబ్బీర్

కామారెడ్డి,ఆగస్ట్17 కాంగ్రెస్ హయాంలోమాత్రమే రైతులకు ఎల్లప్పుడూ న్యాయం జరిగేదని మాజీమంత్రి షబ్బీర్ అలీఅన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని,అందుకే తాము ప్రజల పక్షానా పోరాడుతున్నామని అన్నారు. తెలంగాణ వచ్చాక కేవలం కేసీఆర్ కుటుంబమే లాభపడుతోందన్నారు. మంత్రులు సమస్యలను పక్కన పెట్టి అవినీతికి పాల్పడుతున్నా పట్టించుకోని సిఎం కెసిఆర్ ప్రజలను ఏం పట్టించుకుంటారని అన్నారు. కేవలం ఇతర పార్టీల వారిని బిఆర్ఎస్‌లో చేర్చుకోవడంలోనే కెసిఆర్ విజయం సాధించారని ఎద్దేవా చేశారు. అధికారాన్ని ఉపయోగించి తమ పార్టీ నేతలు, కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది పేర్కొన్నారు. కాంగ్రెస్ హయంలో మంజూరైన జలాశయాలను పూర్తిచేయాల్సింది పోయి పునరాకృతి పేరుతో కొత్త జలశయాలకు తెరలేపి కాంట్రాక్టర్లనుంచి కమిషన్లు తీసుకుంటూ దోచుకున్నారని ఆరోపించారు. ప్రాణహిత చేవెళ్ల జలశయాన్ని పక్కనపెట్టి కాళేశ్వరం జలాశయాన్ని మేడిగడ్డకు మళ్లించి అంచనా వ్యయం ఏకంగా రూ.86వేల కోట్లకు పెంచడంతో అవినీతికి తెరలేపారని అన్నారు. ఇది కేవలం కమిషన్ల కోసం కాక మరోటి కాదన్నారు. బిఆర్ఎస్ సర్కార్ గుత్తేదార్ల ప్రభుత్వంగా మారిందంటూ విమర్శలు సంధించారు. తప్పుడు వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్, ప్రధాని నరేంద్రమోడీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేవలం సోనియా గాంధీ ధృడసంకల్పం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అయితే దానిని తన కుటుంబ అధికారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు కేసీఆర్, మోదీ ఎన్నో అబద్ధపు వాగ్ధానాలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ నేడు రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ మరిన్ని ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వ అక్రమాలను ఎండగడతామని అన్నారు. సర్కార్‌కు ఇది కనువిప్పు కావాలన్నారు. కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల దండుకోవడానికే తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రాజెక్టుల రీ డిజైనింగ్ చేపట్టారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాగునీటి రంగంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని ఆయన గుర్తు చేశారు.



టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కేసీఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల్ని దారుణంగా మోసపుచ్చిందని ఆరోపించారు. ఎన్నికల హామీల్ని నెరవేర్చడం లేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఒకలా, ప్రభుత్వం ఏర్పాటయ్యాక మరోలా మాట్లాడు తోందని విమర్శించారు. రాష్ట్ర రైతాంగం అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ అంశంపై టీఆర్ఎస్ సర్కార్ తీరుపై కాంగ్రెస్ పోరాడుతుందని విరుచుకు పడ్డారు. తప్పుడు హామీల వల్లే కేసీఆర్ తెలంగాణకు సీఎం అయ్యారని అన్నారు. కేసీఆర్ తరహాలో తాము కూడా మోసపూరిత హామీలు ఇచ్చి ఉంటే నేడు కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేదని అభిప్రాయపడ్డారు.

## పుస్తకాలుగా ఎన్‌సిఇఆర్‌టి తొలగించిన పాఠ్యాంశాలు

### 23న పంపిణీ చేయాలని కేరళ ప్రభుత్వం నిర్ణయం

తిరువనంతపురం,ఆగస్ట్17 ): ఎన్‌సిఇఆర్‌టి తొలగించిన అధ్యాయాలను అనుబంధ పాఠ్యపుస్తకాలు గా కొత్తగా ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేయాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. మహాత్మా గాంధీ హత్య, 2022 నాటి గుజరాత్ అల్లర్లు, ఎమర్జెన్సీ కాలానికి సంబంధించి 11, 12వ తరగతి సిలబస్ నుంచి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ తొలగించిన పాఠ్యాంశాలు తిరిగి అందుబాటు లోకి రానున్నాయి. ఆగస్టు 23న ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇక్కడి కాటన్ హిల్ స్కూలులో జరిగే ఒక కార్యక్రమంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కేరళ విద్యాశాఖ మంత్రి వి శివన్‌కుట్టి గురువారం వెల్లడించారు. 11, 12వ తరగతు లకు చెందిన సిలబస్ నుంచి ఎన్‌సిఆర్‌టి తొలగించిన ఈ అధ్యాయాలను తిరిగి చేర్చాలని కేరళ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించింది. ఎన్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల నుంచి అనేక అధ్యాయాల తొలగింపు జరిగింది. కొవిడ్ కారణంగా విద్యార్థులపై పాఠ్య పుస్తకాల భారం తగ్గించడానికి ఈ పని చేపట్టినట్లు ఎన్‌సిఇఆర్‌టి గతంలో ప్రకటించింది. అయితే ఈ తొలగింపు అసలు ఉద్దేశం విద్యాంస్థలపై సిలబస్ భారం కాకుండా కొన్ని స్వార్థశక్తుల ప్రయోజనాలు కాపాడడమే అని ఎవరికైనా సులబంగా అర్థమవుతుందని శివన్‌కుట్టి వ్యాఖ్యానించారు. జాతీయ ప్రయోష్టిద్యాపరమైన ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను కేరళ రూపొందిస్తుందని, 6వ తరతగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలలో ఎన్‌సిఇఆర్‌టి చేసిన మార్పులు కేరళపై పెద్దగా ప్రభావం చూపబోవని ఆయన అన్నారు. అయితే 11, 12వ తరగతి పాఠ్యపుస్తకాలు మాత్రం కేరళకు ఉపయోగపడతాయని, అందుకే తొలగించిన అధ్యాయాలను తిరిగి చేర్చాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను, దేశ చరిత్రను, దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను మరుగున పరచడానికి ప్రయత్నాలు రాజకీయ దురుద్దేశాలతోనే ఈ పాఠ్యాంశాలను తొలగించడం జరిగిందని ఆయన చెప్పారు.

## హామీల అమలు చేయకుండా మోసం

ములుగు,ఆగస్ట్17 ముఖ్యమంత్రి కేసీఆర్ రోజుకో ప్రకటనతో ప్రజలను మభ్యపెడుతున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. బంగారు తెలంగాణ పేరుతో ఇంకెంతకాలం మోసం చేస్తారని అన్నారు. అనేక మందికి జీతాలు రావడం లేదనీ, డబుల్ ఇళ్లు మంజూరు కావడం లేదనీ, రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో బంగారు పంటలు పండే భూములు బంజర్లుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ తదితర ప్రాంతాల్లో బలవంతపు భూసేకరణతో రైతులను ముంచుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ అంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పండుగల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. రైతుల బతుకులు ఛిద్రం అవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రిజర్వేషన్ల పేరిట ముస్లింలను, ఎస్టీలను మోసగిస్తున్నారని ఆరోపించారు.

## రాజీవ్ జయంతి సందర్భంగా ర్యాలీ

హైదరాబాద్,ఆగస్ట్17( భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. 20న ఉదయం 9గంటలకు ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు ఆధ్వర్యంలో పంజాగుట్ట కూడలిలోరాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి సద్భావన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు.

## పోలీసుస్టేషన్‌లో ఉంచి రాత్రంతా కొట్టారు.. కలకలం రేపుతున్న మహిళ ఆరోపణలు

హైదరాబాద్: నగరంలోని ఎల్బీనగర్ పోలీసు స్టేషన్‌లో రాత్రంతా ఉంచి లాఠీలతో కొట్టారన్న ఓ మహిళ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ వద్ద మహిళ బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ నెల 15న రాత్రి 11 గంటలకు ఇంటికి వెళ్తున్న సమయంలో.. పోలీసులు తనను వాహనంలో ఎక్కించుకొని



ఠాణాకు తీసుకెళ్లారని మీర్‌పేట నందిహిల్స్‌కు చెందిన మహిళ ఆరోపించారు. ఆపై మొబైల్ లాక్కొని చిత్రహింసలకు గురిచేశారని చెప్పారు. శరీర భాగాలపై లాఠీతో కొట్టారంటూ గాయాలు చూపించారు. బుధవారం ఉదయం తనను పోలీసులు ఇంటికి పంపించారని ఆమె తెలిపారు.అయితే.. దీన్ని ఎల్బీనగర్ పోలీసులు ఖండించారు. మహిళ ఆరోపణల్లో నిజం లేదని తెలిపారు. ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని.. దీనిపై విచారణ చేస్తామని ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ చెప్పారు. ఏం జరిగిందో తెలుసుకున్న తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు

## నష్టాల్లో సూచీలు.. ఆ వార్తలతో బాటా షేర్లు జూమ్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో మన సూచీలూ నష్టపోయాయి.
చైనా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉందన్న సంకేతాలు అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. దేశీయ మార్కెట్‌లో ప్రభుత్వరంగ బ్యాంకు షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 65,503.85 పాయింట్ల నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 65,046.10 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 388.40 పాయింట్ల నష్టంతో 65,151.02 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 99.75 పాయింట్ల నష్టంతో 19,365.25 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.15గా ఉంది. సెన్సెక్స్‌లో ఐటీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, ఎల్‌అండ్‌టీ, నెస్లే ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి.
రాణించిన బాటా షేర్లు: ప్రముఖ పాదరక్షల సంస్థ బాటా ఇండియా షేర్లు ఇవాళ రాణించాయి. భారత మార్కెట్ కోసం అడిడాస్‌తో ఆ సంస్థ చర్చలు జరుపుతోందన్న వార్తలు ఇందుకు కారణం. ప్రస్తుతం ఈ రెండు సంస్థలు వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.

## పురందరేశ్వరీ దూకుడు వెనుక...



విజయవాడ, ఆగస్టు 17, వచ్చే ఎన్నికలకు కూడా సోము వీర్రాజునే బీజేపీ ఏపీ అధ్యక్షునిగా కొనసాగిస్తారు.. ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని అప్పట్లో అనుకున్నారు రాష్ట్ర పార్టీ నేతలు. వివిధ సందర్భాల్లో జాతీయ నాయకత్వం కూడా ఇదే తరహా సంకేతాలిచ్చింది. ముఖ్యంగా కన్నా లక్ష్మీనారాయణ పార్టీని వీడి వెళ్లే సందర్భంలో అయితే.. సోమునే ఏపీ సుప్రీం అంటూ క్లారిటీ ఇచ్చేసింది. కన్నా నిష్క్రమణ తర్వాత సోము అనుచరులైతే? ఇక మా లీడర్‌దే హవా అన్న నిర్ణయానికి వచ్చేశారు. కానీ.. ఆ అంచనాల్ని తల్లకిందులు చేస్తూ.. ఊహించని విధంగా పురంధేశ్వరిని ఏపీ బీజేపీ చీఫ్‌గా నియమించింది పార్టీ అధినాయకత్వం. పురంధేశ్వరి ప్రకటించిన కొత్తల్లో బీజేపీలోని రెండు వర్గాలూ షాకయ్యాయట.అసలు ఈమె రేస్‌లోకి ఎలా వచ్చారు? పురంధేశ్వరి ఏం మాయ చేశారు..? అని మొత్తం కేడర్ స్టన్ అయ్యారట. అసలు ఏ కోణంలో ఆలోచించి ఆమెకు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పజెప్పారని తెగ శోధించారట. వాళ్ళు శోధించి సాధించింది ఏమీ లేకపోయినా? ఇప్పుడిప్పుడే విషయాలు బయటికి వస్తున్నాయట. లీడర్స్‌కు, కేడర్‌కు క్లారిటీ వస్తోందట. ఎన్టీఆర్ కుమార్తె అని ఇచ్చారని కొందరు.. చంద్రబాబును ఢీ కొట్టడానికే ఆమెకు పార్టీ బాధ్యతలు అప్పజెప్పారని మరికొందరు.. బీజేపీలోని టీడీపీ–వైసీపీ వర్గాలకు కాకుండా బ్యాలెన్స్ చేసేందుకు పురంధేశ్వరిని నియమించారని ఇంకొందరు.. ఇలా ఎవరికి తోచిన రీతిలో వారు విశ్లేషించేశారు. కానీ.. తాజాగా బయటికొస్తున్న విషయాల్ని పరిశీలిస్తే.. పార్టీ అధినాయకత్వం ఈ ఈక్వేషన్లల్లో వేటినీ పరిగణనలోకి తీసుకోలేదని తెలిసింది. ఒకే ఒక్క అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పురంధేశ్వరిని పార్టీ ఏపీ అధ్యక్షురాలిగా నియమించినట్టు తెలిసింది.ఆ ఈక్వేషన్ మరేదో కాదు.. పవన్ కళ్యాణ్. ఎస్? పవన్ కళ్యాణ్ కోసమే పురంధేశ్వరికి ఏపీ పగ్గాలు అప్పజెప్పిందట బీజేపీ అధిష్టానం. అదేంటి? అలా ఎలా జరుగుతుంది అంటే.. పవన్‌ను దూరం చేసుకోకూడదనే ఉద్దేశ్యంతోనే బీజేపీ అధినాయకత్వం పురంధేశ్వరిని నియమించినట్టు సమాచారం. గతంలో సోము వీర్రాజు అధ్యక్షునిగా ఉన్న సందర్భంలో పవన్ కళ్యాణ్‌తో కానీ.. జనసేనతో కానీ గ్యాప్ వచ్చిన ప్రతిసారీ.. తెర వెనక పురంధేశ్వరే సమస్యలు పరిష్కరించారట.

## శుద్ధ జల వాటర్ ప్లాంట్ కు అప్పుడే గ్రహణం పట్టింది

నంద్యాల నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామం ప్రభుత్వ హైస్కూల్లో నాడు నేడు నిధుల కింద శుద్ధ జలం అందించేందుకు ఆర్వో ప్లాంటును ప్రభుత్వము ఏర్పాటు చేసింది. వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు పథకం అమలు చేసింది.దీంతో శుద్ధ జల ప్లాంటు చెడిపోయి. పనిచేయడం లేదు విద్యార్థులు కోళాయిల

ద్వారా వచ్చే నీటిని వినియోగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో శుద్ధ జల ప్లాంట్ నిర్వహణ బాధ్యత హెచ్,ఎం లదే. శుద్ధ జల ప్లాంట్ చెడిపోతే ఆన్ లైన్ లో సంబంధిత విభాగానికి ఫిర్యాదు చేయవలసి ఉ ంటుంది. ఫిర్యాదు ఆధారంగా కంపెనీల ప్రతినిధులు వచ్చి శుద్ధ జల ప్లాంట్ పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఉంది. చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు తప్పని తాగునీటి కష్టాలు లక్షల రూపాయల నిధులు వృధా అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

# విశాఖలో భూమాయ...

విశాఖపట్టణం, ఆగస్టు 17, భూగోళంలో భూమి ఉన్న చోట కబ్జాలు తప్పవు.రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్పదు.దందాలు తప్పవు.గొడవలు తప్పవు.పరిస్థితి చెయ్యి దాటితే రక్తపాతమూ జరుగుతుంది.రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తలలో సగం మందికి పైగా రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉన్న సంగతి బహిరంగ రహస్యం.గతంలో రాజకీయ నాయకులు,వ్యాపారులు వేరుగా కనిపించేవారు.ఇప్పుడు రాజకీయం,వ్యాపారం,నేరాలు మిశ్రమంగా కొనసాగుతున్నవి. అక్రమంగా,వేగంగా ధనార్జనకు గాను ఉన్న మార్గాలలో రియల్ ఎస్టేట్ రంగమే శ్రేయస్కరంగా భావిస్తుంటారు.ఈ రంగంలో ఇబ్బడి ముబ్బడిగా డబ్బు పోగు చేసుకుంటున్న వారిలో 'భూ దాహం' అపరిమితం.అనంతం.దసపల్లా భూముల్లో డెవలపర్‌కు 70 శాతం, యాజమానికి 30 శాతం చొప్పున జరిగిన అగ్రిమెంట్‌పై ప్రశ్నించే మీడియా.. కూర్మన్నపాలెంలో జరిగిన 99:1 అగ్రిమెంట్‌ను ఎందుకు ప్రశ్నించదు?" అని కూర్మన్నపాలెంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు.ఇది ఏడాది కిందటి మాట. "ఇతరుల గురించి మాట్లాడేముందు దసపల్లా భూముల విషయంలో మొదట తనకు అంటిన మురికిని కడుక్కోవాలి" అని ఎంపీ సత్యనారాయణ విజయసాయిపై కౌంటర్ వేశారు.అధికారపార్టీకి చెందిన ఇద్దరు ఎంపీల మధ్య జరుగుతున్న భూ కుంభకోణాలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడవేస్తున్నవి. వైసీపీ ఎంపీలే విశాఖలో భూదందాలకు పాల్పడుతున్నారంటూ విపక్షాలు ఆందోళనలు మూడేళ్ళుగా ఆందోళన చేస్తున్నవి. టీడీపీ హయంలో' లులు గ్రూపు'కు కేటాయించిన భూములను కూడా విజయసాయిరెడ్డి తన వారికే ఇప్పించారని గతంలో టీడీపీ,జనసేన పార్టీలు ఆరోపించాయి. . విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి విశాఖ భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. వివాదస్పద భూముల సెటిల్మెంట్లు ఎక్కువయ్యాయి.ఈ నేపథ్యంలో భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా జరుగుతున్నవి. దసపల్లాకు చెందిన 1196, 1197, 1027, 1028 సర్వే నెంబర్లను 2001లో నిశిద్ధ భూముల జాబితా (22ఏ)లో ఉన్నవి. 60 ఎకరాలలో 40 ఎకరాలను వీఎంఆర్‌డీఏ,నౌకాదళం, జీవీఎంసీ అవసరాలకు తీసుకున్నాయి.మరో 5 ఎకరాలను ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర అవసరాలకు కేటాయించారు. ప్రస్తుతం 15 ఎకరాల భూమి వివాదంలో ఉన్నది.ఈ 15 ఎకరాల భూమి తమకే చెందుతుందని కమలాదేవి వారసులు కోర్టులో సవాల్ చేశారు. హైకోర్టులో వారికి తీర్పు అనుకూలంగా వచ్చింది.ఈ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం 2014లో సుప్రీంకోర్టుకి వెళ్లినా రాణి కుటుంబీకులకే అనుకూలంగా తీర్పు వచ్చింది.ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె, అల్లుడుకు చెందిన కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకునేందుకే నిషిద్ధ జాబితా నుంచి తొలగించారని ప్రతిపక్షాలు ఆరోపించాయి.ఈ ఆరోపనుల నేపథ్యంలో విజయసాయి రెడ్డిని ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్‌చార్జి పదవి నుంచి తొలగించారు.ఆ భూముల విషయంలో ఒప్పందం ఎవరు కుదుర్చుకున్నా న్యాయబద్ధంగా 70:30 పద్ధతిలో అగ్రిమెంటు జరిగినట్టు విజయసాయిరెడ్డి అన్నారు. కూర్మన్నపాలెంలో 10.57 ఎకరాల భూ వివాదం 1982 నుంచి నడుస్తోంది.ఈ వివాదాన్ని పరిష్కరించాలని 2012లో డీఎల్‌బీ ఉద్యోగులు తనను ఆశ్రయించారని ఎంపీ సత్యనారాయణ తెలిపారు.మొత్తం 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టి అందులో ఆ 160 మంది ఉద్యోగులకూ ఒక్కొక్కరికీ ఒక్కో ఫ్లాట్ చొప్పున ఇస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.అందుకు వారు తమ వాటాను ఆయనకు 2012లోనే అగ్రిమెంట్ చేశారు.గొట్టిపల్లి శోభారాణి, ఆమె కుటుంబీకులకు 14,400 చదరపు అడుగులిచ్చేలా 2018 జనవరిలో ఎంపీ ఒప్పందం చేసుకున్నారు.ఈ నిర్మాణాల అనుమతులను 2019 మార్చి 11న జీవీఎంసీ ఆమోదించిందని చెప్పారు.ఆనాడు వైసీపీ అధికారంలో లేదని ఎంవీవీ చెబుతున్నారు.సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఎస్పీకి సంబంధించిన భూమిని ఎంపీ ఎంవీవీ కబ్జా చేశారంటూ 2022 మార్చిలో వివాదం రేగింది.ఎస్పీ మధుకు విశాఖ గాయత్రినగర్ రోడ్డులో 168 గజాల స్థలాన్ని ఎంపీ కబ్జా చేశారని ఆరోపించిన మధు తర్వాత ఎంపీతో రాజీ చేసుకున్నారు.విశాఖలో 'లులు కన్వెన్షన్ సెంటర్' కోసం పోర్టు బంగ్లా ఎదుట 9.12 ఎకరాల ఏపీఐఐసీ స్థలం కేటాయించారు.అది సరిపోకపోవడంతో సీఎంఆర్ గ్రూపునకు చెందిన విశ్వప్రియ ఫంక్షన్ హాల్ స్థలం 3.4 ఎకరాలను ఇచ్చేందుకు గతంలో నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వం 'రివర్స్ టెండరింగ్' పేరుతో లులుతో ఒప్పందాన్ని రద్దు చేసింది. ఆ సంస్థకు ఇచ్చిన భూములకు బదులుగా ప్రభుత్వం సీఎంఆర్‌కు ఇచ్చిన భూముల ఒప్పందాలు రద్దు కాలేదు.ఇదే మరో భూ దందాకు కారణమైందని జనసేన ఆరోపణ.భూ వివాదాలన్నీ వైసీపీ నేతల చుట్టే తిరుగుతున్నవి. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యానారాయణ భార్య, కొడుకుతో పాటు ఆయన ఆడిటర్ కిడ్నాప్ రియల్ ఎస్టేట్ వివాదం కారణంగానే జరిగింది.కిడ్నాప్ కథ సుఖాంతమైన తర్వాత "ఇక విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయన"ని ఎంపీ స్పష్టం చేయడం సీఎం జగన్ పరిపాలనకు మచ్చ. కాగా దసపల్లా,కూర్మన్నపాలెం,లులు గ్రూపు వివాదాలే కాకుండా హయగ్రీవ,భీమిలి రామానాయుడు స్టూడియోలో లేఅవుట్... వంటి అనేక భూ దందాలు వైసీపీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతున్నవి.విశాఖలో భూములకు అమాంతం ఊహించని విలువ పెరిగిపోవడంతో ప్రైమ్ ఏరియాలో వంద గజాల స్థలం ఒక కోటి నుంచి రెండు కోట్ల వరకు పలుకుతోంది. లులు గ్రూపు ఒప్పందంలోని వివాదాస్పద భూములు విలువ వందల కోట్లు ఉంటుంది. 'దసపల్లా' నగరం నడిబొడ్డున్న ఉండగా, కూర్మన్నపాలెంలోని భూములు కూడా ఖరీదైన ప్రాంతంలో ఉన్నాయి. విశాఖను పరిపాలన రాజధానిగా చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుండగా అదే సమయంలో విశాఖలో అధికార పార్టీ కీలక నాయకులు,ఎంపీలు,మంత్రులు,ఇతర ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నవి. రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లోనే ఈ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నవి.ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ,రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నవి.

# సీబీఐకి అనంతబాబు కేసు

రాజమండ్రి, ఆగస్టు 17, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు సరిగాలేదని, సీబీఐకి అప్పగించాలని బాధితుడి తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై కోర్టులో వాదనలు ముగిశాయి వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో ఏపీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఎమ్మెల్సీ అనంత బాబు తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి ఇంటి వద్ద పడేసి వెళ్లిపోయాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం అయింది. ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల ఆందోళనతో పోలీసులు అనంతబాబును అరెస్ట్ చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఎమ్మెల్సీ అనంత బాబు తరుపున ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించగా, హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. ఈ కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్యను ఎందుకు నిందితురాలిగా చేర్చలేదని కోర్టు ప్రశ్నించింది. సీసీ విజువల్స్ లో ఉన్న వారిని ఎందుకు కేసులో చేర్చలేదని ప్రశ్నించింది. కేవలం ఎమ్మెల్సీ అనంత బాబును మాత్రమే కేసులో ఎందుకు చేర్చుడం కోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు సరిగా చేయలేదని, సహ నిందితుల్ని వదిలేశారని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా కేసు వివరాలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ప్రభుత్వం అందించింది.సింగిల్ జడ్జి ఆదేశాలకు అనుగుణంగా అనుబంధ ఛార్జ్‌షీట్ లేదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. డ్రైవర్ హత్య కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని బాధితుడి తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారించింది. పిటీషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు. ఈ హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు పోలీసుల దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారని కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు న్యాయవాది శ్రవణ్. కోర్టు ఆదేశించినా సీసీటీవీ కెమెరా విజువల్స్ లో ఉన్నవారిని పోలీసులు పట్టుకోలేదని హైకోర్టు అభ్యంతరం తెలిపింది.

ఈ హత్యలో వారి పాత్ర లేదని ఎలా నిర్ధారణకు వచ్చారు కోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఆ వివరాలను అదనపు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు పేర్కొనలేదని పోలీసులను కోర్టు ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది.ఈ కేసును సీబీఐకి ఇవ్వొద్దని ఎమ్మెల్సీ అనంతబాబు తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకు ప్రయత్నించారు. కానీ ఆయన వాదనలు వినేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఈ కేసులో తీర్పును రిజర్వ్ చేసింది. మాజీ డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు. అనంతబాబుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనంతబాబును అరెస్టు చేసిన 90 రోజులు దాటినా పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేయకపోవడం, పలు కారణాలు ఛార్జ్ షీట్ దాఖలు ఆలస్యం చేయడంతో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దోషులను తప్పించేందుకు దర్యాప్తు చేయడం లేదని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సీబీఐ విచారణతో తమను న్యాయం జరుగుతోందని, ఈ కేసులో సీబీఐకి అప్పగించాలని కోర్టును కోరారు.

# ఆయుష్మాన్ భారత్ లో అవకతవకలు

తిరువనంతపురం, ఆగస్టు 17, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవకతవకలు జరిగాయి. కాగ్ విడుదల చేసిన నివేదిక ఇప్పుడు షాకింగ్ కు గురి చేస్తోంది. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ కి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మరో షాకింగ్ రిపోర్ట్ వచ్చింది. ఇందులో ఇప్పటికే మరణించిన 3,446 మంది రోగుల చికిత్స కోసం మొత్తం రూ.6.97 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఈ రోగులందరూ చనిపోయినట్లు డేటాబేస్‌లో చూపినట్లు వెల్లడించింది. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి ఇలాంటి నివేదిక రావడం ఇదే మొదటిసారి కాదు.. ఇంతకు ముందు కూడా ఒకే మొబైల్ నంబర్‌లో 7.5 లక్షల మందికి పైగా రిజిస్టర్ అయ్యారని, ఆ నంబర్ కూడా చెల్లదని కాగ్ నివేదిక పేర్కొంది. ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన 2018 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రారంభించిన పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే దీని ఉద్దేశం. అయితే రోగులు చనిపోయినా కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఈ పథకం కింద డబ్బులు పొందడం గమనార్హం. డేటాబేస్ నుంచి వెల్లడి కాగ్ ఆయుష్మాన్ భారత్ యోజన డేటాబేస్ ఆడిట్ ప్రారంభించినప్పుడు అటువంటి అవకతవకలు గుర్తించారు. పథకం లావాదేవీ నిర్వహణ వ్యవస్థలో ఇప్పటికే చనిపోయినట్లు ప్రకటించబడిన రోగుల చికిత్స నిరంతరం కొనసాగుతుందని, డబ్బు వారి చికిత్స కోసం ఖర్చు చేయడం లేదు. అంటే, వేలాది మంది రోగులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద చికిత్స అందిస్తున్నట్లు చూపించారు. దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో మొత్తం 3,446 మంది రోగులు ఉండగా, వీరి చికిత్స కోసం రూ.6.97 కోట్లు ఆసుపత్రులకు చెల్లించారు. కేరళలో అటువంటి రోగుల గరిష్ట సంఖ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. కేరళలో అటువంటి రోగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. చనిపోయినట్లు ప్రకటించినప్పటికీ చికిత్స పొందుతున్న మొత్తం 966 మంది రోగులు ఇక్కడ ఉన్నారు. వీరి చికిత్స నిమిత్తం రూ.2,60,09,723 ఆసుపత్రులకు చెల్లించారు. దీని తరువాత అటువంటి రోగులు మధ్యప్రదేశ్‌లో 403, ఛత్తీస్‌గఢ్‌లో 365 మంది గుర్తించారు. వీరి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ప్రస్తుతం, పథకం కింద రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం.. ఆసుపత్రిలో చేరడం, డిశ్చార్జ్ మధ్య రోగి మరణిస్తే, ఆడిట్ తర్వాత ఆసుపత్రికి చెల్లించబడుతుంది.2020 లో అటువంటి లోపాల గురించి నేషనల్ హెల్త్ అథారిటీ (ఔఉం)కి సమాచారం అందించబడింది అని అంఉ నివేదికలో కూడా తెలిపింది. కొన్ని నెలల తర్వాత వారి తరపున వ్యవస్థను రూపొందించాలని, సరిదిద్దినట్లు తెలిపారు. ఇచ్చిన తర్వాత చనిపోయినట్లు చూపబడిన వ్యక్తి చికిత్స కోసం నిధులు విడుదల చేయరు. అయితే, పథకం అనేక మంది లబ్ధిదారులు చికిత్స సమయంలో చనిపోయినట్లు చూపించారు. . సిస్టమ్‌లోని లోపాలు తొలగించబడలేదని ఇది చూపిస్తుంది.

# ఒక్కటైన బాలినేని, మాగుంట వర్గాలు

ఒంగోలు, ఆగస్టు 17, ఒంగోలు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. మంత్రి పదవి కోల్పోయిన తర్వాత జిల్లా బాధ్యతలు కూడా దక్కకపోవడంతో ప్రాంతీయ సమన్వయకర్త పదవిని కూడా బాలినేని వదిలేసుకున్నారు. మరోవైపు జిల్లాపై పట్టు నిలుపుకునేందుకు మాగుంటతో జట్టు కట్టారనే ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఒంగోలులో పట్టు నిలుపుకోవాలని భావిస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఇప్పటి నుంచి పావులు కదపడం ప్రారంభించారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో సీటు దక్కుతుందో లేదోననే టెన్షన్‌తో ఉన్న మాగుంటను కూడా తనతో జట్టు కలుపుకోవడం జిల్లా రాజకీయాలను రసవత్తరంగా మార్చింది.ప్రకాశం జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి.ఇళ్ల పట్టాల వ్యవహారంలో తాను అక్రమాలకు పాల్పడినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆగష్టు 15 వేడుకల్లో సవాల్ విసిరారు.జిల్లాలో నిస్వార్ధంగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నామని, బురద చల్లడానికి ప్రయత్నం చేస్తే పేదలు క్షమించరని, స్కామ్‌లు నిరూపించలేకపోతే రాజకీయ సన్యాసం చేస్తారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తీరుతానని బాలినేని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను ఒంగోలు అసెంబ్లీ నుంచి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నుంచే పోటీ చేస్తామని బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఒంగోలు నగర పాలకసంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఎంపీ మాగుంటతో కలిసి ఆయన హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను నియోజకవర్గం మారుతానంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కొందరు కావాలనే ఇటువంటి ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దన్నారు.ఒంగోలు ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేయటం తథ్యమని చెప్పారు.ఒంగోలు రాజకీయాలపై పట్టు నిలుపుకునే విషయం ముఖ్యమంత్రి సమీప బంధువులైన వైవీ.సుబ్బారెడ్డికి, బాలినేని శ్రీనివాస రెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయి. వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. వైఎస్సార్ అనుచరుడిగా బాలినేని రాజకీయాల్లో ఎదిగారు. వైఎస్ మంత్రివర్గంలో పనిచేశారు. ఆ తర్వాత జగన్ కోసం కాంగ్రెస్ పార్టీని వీడారు.ఈ క్రమంలో కొన్నాళ్లుగా బాలినేని, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాల మధ్య పొసగడం లేదు. 2014 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. 2019ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2024 ఎన్నికల్లో వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే బాలినేని, మాగుంట జట్టు కట్టినట్టు చెబుతున్నారు.బాలినేని రాజకీయ భవితవ్యంపై గత కొన్నాళ్లుగా ప్రకాశం జిల్లాలో చర్చ సాగుతోంది. ఒకప్పుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా మొత్తాన్ని తన గుప్పెట్లో ఉంచుకున్నారని బాలినేనిపై విమర్శలు ఉన్నాయి. మంత్రి వర్గంలో పదవి కోల్పోయిన తర్వాత కనీసం జిల్లా బాధ్యతలు తనకు ఇవ్వాలని కోరినా జగన్ అందుకు అంగీకరించలేదు. తాజాగా సుబ్బారెడ్డి కుటుంబం క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలతో బాలినేని అలర్ట్ అయ్యారు.బాలినేని కూ?డ తన కుమారుడికి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. అటు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ కావడానికి ముందు మాగుంట రాఘవ వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి పోటీ చేస్తారని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ప్రకటించారు. దీంతో ఒంగోలు పార్లమెంటు స్థానానికి పోటీ తీవ్రమైంది. జిల్లా రాజకీయాలపై పట్టు నిలుపుకోవడంతో పాటు భవిష్యత్తును కాపాడుకునే క్రమంలో బాలినేని, మాగుంట కుటుంబాలు ఒక్కటైనట్టు కనిపిస్తోంది. గతంలో వీరిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ఎంపీ మాగుంటపై బాలినేని తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఉదంతాలు కూడా ఉన్నాయి.

# గెలుపు గుర్రాలకే టిక్కెట్లు... క్లారిటీ ఇచ్చేసిన అధిష్టానం

విజయవాడ, ఆగస్టు 17,మొహమాటం లేదు.. ఫీల్ అవుతారన్న ఫీలింగూ లేదు.. గెలిచే అవకాశం ఉంటేనే ఛాన్స్. లేదంటే అంతే సంగతులు. ఏపీలో ఎన్నికల హడావిడి మొదలవుతున్న వేళ వైసీపీ అధిష్ఠానం ఆ పార్టీ నేతలకు తేల్చిచెప్పిన మాటలివి. అధిష్టానం చుట్టూ తిరిగితే ఉపయోగంలేదు.. గల్లీగల్లీకి వెళ్లాల్సిందే. పైరవీలతో కాదు.. ప్రజల్లో ఉంటేనే టికెట్ అంటూ టికెట్ల కేటాయింపు విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతోంది ఫ్యాన్ పార్టీ.ఏపీలో కూడా ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. గడిచిన నాలుగేళ్లు ఒక లెక్క.. ఈ ఎనిమిది నెలలు మరో లెక్క. అందుకే అన్ని పార్టీల అధినేతలు బుర్రలకు పదును పెడుతున్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ గెలవాలంటే ఏం చేయాలి? ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? తమ పార్టీకి నష్టం తెచ్చిపెట్టే ఎమ్మెల్యేలు ఎవరనే దానిపై దృష్టి పెట్టారు. అయితే ఎన్నికల్లో టికెట్లు ఎవరికివ్వాలనే అంశంపై వైసీపీ అధిష్ఠానం స్పష్టమైన విధానాన్ని ఎంచుకుంది. ప్రజాబలం ఉన్న నేతలకే అవకాశాలు ఇవ్వాలని ఈ విషయంలో మరో అభిప్రాయానికి తావివ్వకూడదని స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది.ఇదే విషయాన్ని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టికెట్ ఆశించేవారి సంఖ్య పార్టీలో పెరుగుతోందని, కానీ.. అందరికీ టికెట్ ఇవ్వలేమన్నారు. బలాబలాలను బట్టే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయం నచ్చనివారు వారికి నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చని.. ఇందులో ఎవరి బలవంతం ఉండదని ఖరాఖండిగా చెప్పారు సజ్జల.అటు చంద్రబాబు, ఇటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దూకుడు పెంచడంతో తమ పార్టీ ఎమ్మెల్యేల పనితీరును వైసీపీ అధిష్ఠానం సీరియస్‌గా గమనిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తోంది. ఎవరికైనా మార్కులు, గ్రేడ్లు తగ్గితే మాత్రం.. అస్సలు ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరికలు ఇస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరు, నియోజకవర్గాలలో పరిస్థితిపై సర్వేలు తెప్పించుకున్న సీఎం జగన్? గతంలో ఎమ్మెల్యేలకు క్లాసులు కూడా పీకారు.పర్ఫామెన్స్ వీక్ ఉన్న వారందరికీ ఇప్పటికే ఒకసారి తాడేపల్లి ప్యాలెస్‌లో వర్క్ షాప్ నిర్వహించి మరీ చక్కదిద్దుకోవాలని హెచ్చరించారు. ఇకనైనా పని తీరు మార్చుకోకపోతే టికెట్లు ఇవ్వడం కష్టమేననని కూడా అప్పుడే తేల్చేశారు. అయితే వారిలో ఎందరిలో మార్పు వచ్చిందో.. ఎందరిలో మార్పు రాలేదో తెలియదు కానీ.. పని గ్రాఫ్ పడిపోయిన ఎమ్మెల్యేలకు మాత్రం వచ్చే ఎన్నికలలో టికెట్ దక్కే అవకాశాలు ఇసుమంతైనా లేవని తేటతెల్లమైపోయినట్లు తాడేపల్లి ప్యాలెస్ వర్గాల నుంచే గట్టిగా వినిపిస్తోంది.

## అణగారిన వర్గాలను అనగ దొక్కడమే జగన్ ప్రభుత్వ ధ్యేయం.

– జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్ ఎన్ సి బజారన్న.



కర్నూలు ఆగష్టు 17 విభారె న్యూస్.అణగారిన వర్గాలను అణగదొక్కడమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఛైర్మన్ ఎన్ సి బజారన్న విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మన ముఖ్యమంత్రి 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అంటరానితనంపై యుద్ధం అని వ్యాఖ్యానించారని కానీ అనగారిన వారిని అనగా తొక్కడమే ప్రభుత్వ లక్ష్యమని మాట్లాడి ఉంటే బాగుండేదని ఎందుకంటే జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి దళితులకు ఉన్న 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని, ఎస్సీ కార్పొరేషన్ ను మూడుగా విభజించి వారికి నిధులు ఇవ్వకుండా చేశారని, విదేశీ విద్యను రద్దు చేశారని, భూ పంపిణీ విధానమును దళితుల భూములను దౌర్జన్యం తీసుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రద్దుచేసి దళితుల పిల్లలను విద్యకు దూరం చేశారని, చదువుకున్న పిల్లలకు స్కాలర్ షిప్స్ లేకుండా చేశారని, హాస్టల్ వసతులు లేకుండా ఎస్సీ కార్పొరేషన్ లోన్లు లేకుండా యువతకు ఉపాధి లేకుండా చేశారని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని కానీ మన ముఖ్యమంత్రి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సభలో అంటరానితనంపై యుద్ధం అని చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మీ ప్రభుత్వంలో దళిత మహిళలపై మానభంగాలు,హత్యలు, దౌర్జన్యాలు భూ ఆక్రమణలు ఈ 76 సంవత్సరాలలో ఇన్ని ఘోరాలు ఎప్పుడు చూడలేదని బజారన్న విమర్శించారు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజ గోపుర నిర్మాణానికి రాయచూరు వాస్తవ్యుల విరాళం.



కౌతాళం ఆగష్టు 17 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు రాయచూరు వాస్తవ్యులు కుంటనహల్ విజయ్ కుమార్, కుటుంబ సభ్యులు ? 100100/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహాదేవ స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అత్యద్భుతమైన గుడి నిర్మాణం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 17 విభారె న్యూస్ :-నంద్యాల మండలము పుసులూరు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది , గురువారం ప్రారంభమైన ప్రతిష్టా కార్యక్రమాలు శనివారం అన్నదానంతో ముగుస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషుల సహాయ సహకారంతో 45 రోజుల లోపే గుడి నిర్మాణం పూర్తి చేసామని కరుణామయ విద్యాసంస్థల ఛైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి ప్రసాద్ దంపతులు, స్థల దాత దండే నాగేంద్ర ప్రసాద్ దంపతులు కరుణామయ విద్యా సంస్థల డైరెక్టర్ దండే వెంకట నరేష్ దంపతులు, విగ్రహ దాతలు, మాజీ సర్పంచ్ సతీష్ దంపతులు ఊరి ప్రజలు పాల్గొని ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి

## ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 17 విభారె న్యూస్ :-విద్యతోనే సమాజం అన్ని రంగాలలో పురోగభివృద్ధి సాధ్యమవుతుందని, గిరిజన విద్యార్థులు గురువుల మార్గ నిర్దేశకత్వంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.గురువారం పాణ్యం గిరిజన బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ జె కృష్ణ నాయక్ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ అధ్యక్షతన ప్రిన్సిపల్ కృష్ణ నాయక్ ను అభినందించారు.ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత గురువుదే మూడవ స్థానమని, గురువుల మార్గ నిర్దేశకత్వంలో యువత మంచివైపు నడిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిపిఎస్ సోషల్ మీడియా విక్రం నాయక్, వైస్ ప్రిన్సిపాల్ జీవ రత్నమ్మ, హేమలత, మహేశ్వరమ్మ, నాగరాణి,గౌసియ్య, బాలకృష్ణ, జే ఆర్ నాయక్, రామిరెడ్డి, చెన్నకేశవ, మరియు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపియుడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## సేవ్ జర్నలిజం డే పై సెమినార్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులకు సన్మానం





నంద్యాల మా ప్రతినిధి ఆగస్ట 17 విభారె న్యూస్ :- ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణా డిగ్రీ కళాశాల శ్రీ వివేకానంద ఆడిటోరియంలో గురువారం ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు ప్రధానకార్యదర్శులు చలంబాబు, లక్ష్మీనరసింహ, మణికంఠ, ఉస్మాన్ బాషల ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ మంత్రి ఎస్ఎండీ ఫరూక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖాదరాబాదర నరసింగరావు, రామకృష్ణా విద్యాసంస్థల చైర్మన్ డా. రామకృష్ణారెడ్డి, సీనియర్ అడ్వకేట్ తులసి రెడ్డి . సేవ్ జర్నలిజం అనే అంశంపై ప్రధానంగా సమావేశంలో ఏపీడబ్ల్యూజే సినియర్ జర్నలిస్టు జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, శశిశేఖర్ శర్మ, మాజీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కందుకూరి శ్రీరామూర్తి, ప్రభాకర్ రెడ్డిలు జర్నలిస్టుల సమస్యలు, వాటి పరిస్థితులు, గతంలో జరిగిన సంఘటనల్లో పాత్రికేయులు ఎదుర్కొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి యూనియన్ యొక్క సహకారం, నేటి పరిస్థితుల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, వాటిని ఎలా ఎదుర్కొవాలి, ప్రభుత్వాలు జర్నలిస్టల రక్షణకు, సంక్షేమానికి చేయవలసిన ప్రత్యేక చట్టాలపై తెలియజేశారు. అనంతరం నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులకు సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలకు, సమాజానికి దిశానిర్దేశం చేసే వారు జర్నలిస్టులని తెలిపారు. జర్నలిస్టు లేకపోతే సమాజంలో ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వానికి తెలియజేసి వాటిని పరిష్కరించే దిశగా నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. కరోనా సమయంలో మీడియాఎంతో కీలక పాత్ర వహించిందన్నారు. తమ ప్రాణాలను లెక్కచేయక కుటుంబాలకు దూరంగా సాహసోపేతంగా ప్రజల మధ్య ఉంటూ విధులు నిర్వహించారన్నారు. జర్నలిస్టులు వాస్తవ వార్తలను ఎవరికీ భయపడకుండా ధైర్యంగా వ్రాయాలని, వ్యక్తిగత కక్షతో వార్తలను వ్రాయవద్దని కోరారు. శిల్పా కుటుంబానికి ప్రత్యేక స్థానం, విజయాలు వరించాయంటే అది జర్నలిస్టుల ఘనత అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాల ఆధారంగా వార్తలు వ్రాస్తున్నారని, అది సరికాదన్నారు. జర్నలిస్టు సమాజంలో ఉన్నత విలువలను కాపాడాలని తెలిపారు. ఉన్నత విలువలతో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ధ్వజస్తంభానికి బంగారు పూత కొరకు హైదరాబాద్ వాస్తవ్యుల విరాళం.



శ్రీశైలం ఆగష్టు 17 విభారె న్యూస్శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఆలయం పడమటి ధ్వజస్తంభానికి బంగారు పూత కొరకు హైదరాబాద్ వాస్తవ్యులు మహిసాయి శ్రీనివాస్ బొబ్బిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి రామకృష్ణ కు రు.2,00,000 లు విరాళంగా అందజేశారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి స్వామివారి చిత్రపటమును అందజేసి లడ్డు ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మీరా జోత్ హనుమంత్ నాయక్, సహాయ స్థపతి అయిలూరు ఉమా వెంకట జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం అన్నప్రసాద వితరణకు, గో సంరక్షణ పథకానికి మల్లన్న భక్తుల విరాళం.



శ్రీశైలం ఆగష్టు 17 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్నప్రసాద వితరణకు విరాళముకు రూ.3,98,000.00, గో సంరక్షణ పథకానికి రు. 1,02,000/-లను టి. కృష్ణమూర్తి హైదరాబాద్ వాస్తవ్యులు ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు మేరాజోత్ హనుమంత్ నాయక్, ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు,ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ తదితరులు ఉన్నారు

## సంక్షేమ హాస్టళ్లను మరిచిన ప్రభుత్వం.. డి ఎస్ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక.

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 17,ఆంధ్రరేఖ విలేఖరిరాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ను మరిచిందని డిఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎమ్మిగనూరు డిటిఎఫ్ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు, ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో సంక్షేమ హాస్టలను పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యార్థుల జీవితాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కోసం విద్యార్థులు మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థుల వసతి,విద్య దీవెన హాస్టల్ మిస్ కాస్మోటిక్ చార్జీలు అన్నిటిని కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తాలూకా అధ్యక్షుడు వీరేంద్ర కార్యదర్శి వీర ప్రతాప్ వారితో పాటు 20మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు , రాజు, దినేష్, వినయ్, భీమేష్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## డీ ఆర్ ఎం మనిష్ అగర్వాల్ ను సన్మానించిన - ఎంపీ



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 17 విభారె న్యూస్ :- నంద్యాల రైల్వే స్టేషన్ ను గురువారం డీ ఆర్ ఎం మనిష్ అగర్వాల్ సందర్శించారు. డీ ఆర్ ఎం మనిష్ అగర్వాల్ ను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి సత్కరించి నంద్యాల పార్లమెంటు లోని పలు సమస్యలు వివరించారు. 1.కౌలూరు మరియు నెరవాద దగ్గరున్న రైల్వే గేట్ మూసివేయడం వలన రైతులకు మరియు పొలాలకు వెళ్లే దారి కష్టం కావడం వలన రోడ్ అండర్ బ్రిడ్జి కావాలని .2. నెరవాడ రోడ్ అండర్ బ్రిడ్జి దగ్గర వర్షకాలమ్ లో నిల్లు నిలవటం వలన రాక పోకలకు కష్టం గా ఉందని.3. మైసూర్ నుండి రేణిగుంట వరకు ఉన్న వారంతాపు ఎక్స్ ప్రెస్ ను నంద్యాల వరకు పొడగించాలని .4.విశాఖపట్నం- కడప వరకు తిరిగే తిరుమల ఎక్స్ ప్రెస్ ని నంద్యాల వరకు .దీని వలన గూడూర్,ఒంగోలు,నెల్లూరు,బాపట్ల మరియు తెనాలి ప్రాంతాలకు నంద్యాల వాసులకు మేలని .5.బనగానపల్లె మరియు కోయిలకుంట్ల రైల్వే స్టేషన్లలో రిజర్వేషణ్ కౌంటర్ కావాలని .6.నంద్యాల నుండి ఎర్రగుంట్ల రూట్లో కోచ్ ఇండికేషన్ బోర్డ్స్ ఏర్పాటు చెయ్యాలని .7.బేతంచెర్ల లో పలు ఎక్స్ ప్రెస్ . రైళ్లు ఆపాలని .8.నంద్యాల నుండి చెన్నై కి ఎక్స్ ప్రెస్ రైళ్లను నడపాలని.9.కడప- అరక్కోణం పాసెంజర్ రైలుని నంద్యాల వరకు పొడగించాలని.10.గుంతుర్- ధోన్ ఎక్స్ ప్రెస్ ను ధర్మవరం మరియు నర్సాపూర్ వరకు పొడిగించాలని కోరారు. డీ ఆర్ ఎం మనిష్ అగర్వాల్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు

## ప్రభుత్వ వైద్యశాలలో నర్సింగ్ విద్యార్థులను వేధిస్తున్న వైద్యుడు పై చర్యలు తీసుకోవాలి. ఎస్ ఎఫ్ ఐ



కర్నూలు, ఆగష్టు 17 విభారె న్యూస్ :కర్నూలు జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ ఎఫ్ ఐ ) కమిటీ ఆధ్వర్యంలో డిఎం ఉ హెచ్ ఓ జిల్లా వైద్య శాఖ అధికారి రామ గిడ్డయ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడుతూ కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ విద్యార్థులను వేధిస్తున్న వైద్యుడి పై చర్యలు తీసుకోవాలి. కర్నూల్ నగరంలో ఉన్న ఆదర్శ నర్సింగ్ స్కూల్లోని ఏఎన్ఎం జిఎన్ఎమ్ కోర్సులలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులు కోర్స్ నిబంధనల ప్రకారం మూడు నెలలు విద్యార్థులు ఏదైనా హాస్పిటల్లో పనిచేయాల్సి ఉంటుంది. అలా కల్లూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి విద్యార్థినిలను రెండు నెలలుగా అక్కడ ఉన్న డాక్టర్ విద్యార్థినిలను ఇబ్బంది పెట్టడం వల్ల విద్యార్థినిలు మానసికంగా ఇబ్బంది పడి పీహెచ్సీకి వెళ్లలేక పోతున్నారు. కాబట్టి విద్యార్థులు మానసికంగా లైంగికంగా వేధిస్తున్న డాక్టర్ పై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి ఉదయ్ , అమర్ , నరసింహ మరియు నగర నాయకులు ఆర్యన్ పాల్గొన్నారు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానము నందు ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు.

కౌతాళం ఆగష్టు 17 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానంలో నెల రోజులపాటు జరుగు శ్రావణమాస ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమైనాయి. శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ద్వజారోహణ పూజ, గోపూజ, గణపతి పూజ, ఆలయ శుద్ధి, స్వస్తి పుణ్యాహవచనం తదితర పూజా కార్యక్రమాలతో శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ ఈవో వాణి, ధర్మకర్త మండలి చైర్మన్ నాగరాజు గౌడ్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి చే నిర్వహించడం జరిగినది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190